# ఆనందంలేని వాసంతి

రచన:
శ్రీ ఐ. సూర్యనారాయణ

రేడియోలో పాట వినబడుతుంది-కలకాలానిది, విలువైనది, బ్రతుకు కన్నీటిధారలలోనే బలి చేయను అని. అది ఆలకించిన వాసంతి కన్నుల నుండి నీటిబిందువులు జలజలరాలాయి. తానెవరు తల్లిదండ్రులు చిన్నపుడే కరువై, అనాధాశ్రమంలో ఎవరో పుణ్యాత్ములు చేర్చారు.

తనకు చిన్నతనం. ఎందుకంటే అప్పట్లో అక్కడున్న పిల్లలంతా తనలాగే ఇంచుమించు అలాంటివారే. అక్కడున్న అధికార్లని, ఆయాలని బాబాయి, పిన్నిగారు, అమ్మగారు అని పిలచి అందరిలాగ వారి అభిమానాన్ని సంపాదించుకొన్నది వాసంతి. తన పుట్టిల్లే అనాధ శరణాలయము. బాబాయిగారికి తనంటే ఎంతో ఇష్టం

తనతో స్నేహము పంచుకొన్న రోజా రమణిని వాళ్ళ తల్లిదండ్రులు వచ్చి తీసుకుపోయినపుడు తను ఎంతో బాధగా దుఃఖించింది. గబగబా బాబాయిదగ్గరికి వెళ్ళి మా అమ్మ ఎపుడు వస్తుందండి అని అడిగింది. అపుడు బాబాయి ఎవరితో మాట్లాడుతూ చిరాకుగా ఆ వస్తుంది వస్తుంది, చచ్చి ఏ లోకాన్నుందో చూస్తూవుండు. పోయి చదువుకో అని కసిరాడు. ఆయన చెప్పినదానికి వాసంతి లేతహృదయం చివుక్కుమంది. ఒంటరిగా గదిలో ఒకమూల కూర్చుని ఏడ్చేది...

వాసంతీ!'' బాబాయిగారి కంటం మృదువుగా వినిపించింది. చూడమ్మా! మీ అమ్మ! చచ్చిపోయింది. అయినా నీకు భయం లేదమ్మా నేనున్నాను అని అనగానే అమాంతంగా అతని చుట్టేసింది వాసంతి. నీకు తల్లిఅయినా తండ్రి అయినా దేవుడేనమ్మ! నిన్ను నేను పెంచుకొంటానమ్మా. నీకు భయంలేదు అన్నాడు.

అప్పటినుంచి అతనంటే ఇష్టం తనకు. అంతులేని అపేక్ష. ఆటపాటలలోను, చదువులోను, తుదకు అందంలోను అందరికంటే తనే ఫస్టు...

B,A. మెరిటు స్కాలర్‌సిప్‌తో ప్యాసయింది వాసంతి. తనకు పరిపూర్ణమైన వయసు, మంచి అందం. ఆ వూరి జమీందారియైన భుజంగరావుగారు ఒకనాడు శరణాలయానికి వచ్చి తనను చూడడం, పెళ్లి చేసుకుంటాను అని అనడం అయింది. అతనికి సుమారు 60 ఏళ్ల వయసు వుంటుంది. పైగా గుండెపోటు, ఆవేశం. కాని 40 సం॥ వయసులాగ హుందాగ కనబడతాడు. అతని కోరిక వాసంతి, బాబాయి ఆలకించి చాల వింతగా తోచింది. పైగా అక్రమంగా లేచి, ఆసంహించుకొన్నాడు. ఇటువంటి అందాలరాశి, గుణవంతురాలు అనాథగా వుందికదా అని కోరడం చాల పొరపాటని అనుకొన్నాడు. ఇరవై ఏళ్ళ పిల్లని 60 ఏళ్ళ ముసలి బడుక్కిచేయడమా అని నిరసించారు అక్కడ పెద్దలు.

అనాధకదా అని వంచిద్దామనుకొన్నాడు? మనమంతా లేమా వాసంతికి అని అన్నారు కసిగా అమ్మగారు. అందమైన పిల్ల. కో అంటే కోటిమంది దొరుకుతారు. పెళ్ళికొడుకు కాటికి కాళ్లుచాచుకొనేవాడే కావాలా? బుద్ధిలేకపోతే సరి అని అన్నారు అన్నయ్యగారు. అంతా విని వాసంతి తన శ్రేయస్సు ఇంతమంది కోరుకుంటున్నారుకదా అని మీ ఋణం ఎలా తీర్చుకోవాలో నాకు తెలియడంలేదు. కానీ...కానీ... నన్ను క్షమించండి.

ఏమిటమ్మ? దేనికమ్మ అని వింతగా అడిగారు బాబాయి. మతి ఉండే మాట్లాడుతున్నాను? బాబాయి, నాకామధ్య కడుపునొప్పి వచ్చింది. దానికి ఆపరేషను చేసారు డాక్టరు. ధాని ఫలితంగా నాకీజన్మలో మాతృత్వాత్రి

అయ్యే భాగ్యం లేదు అని చెప్పారు. అది దాచి రహస్యంగా ఇకొకరి జీవితంతో ముడిపెట్టుకొని వాళ్లకు అపకారం చేయలేను. నీకు తెలియదా బాబాయి. ఇదంతా దాచి నా సుఖంకోసం ఒక యువకుడిని పెళ్ళిచేసుకొని అతనిని సంతాన విహీనుడగా చేసి ఏం సుఖపడగలను చెప్పండి. బిడ్డలంటే ఆసక్తిచూపని తండ్రి వుంటాడా? నీకు బిడ్డలు లేరు. నీవు గొడ్రాలువి అని లోకం కోడై కూస్తే ఏ తండ్రి ఊరుకుంటాడు. అపుడు అతను మరోపెళ్ళికి ప్రయత్నిస్తే నా జీవితం ఏంకావాలి. ఫాదర్'' నా స్థానంలో మరో స్త్రీ వస్తే నా హృదయం భరించలేదు బాబాయి. జమీందారుగారు పిల్లలు వున్నవారు. ఆయనకు పిల్లలు కాదు ముఖ్యము. నేనున్నాను నీకు తోడుగా జీవితానికి అని జీవిత దేవతగా సాటిచెప్పే మనిషి కావాలి! అదీ ఒక ధర్మచట్టానికి. పవిత్రబంధానికి మాంగల్యధారణకు ముడిపడిఉండాలి. అటువంటి మమతే ఆయన కోరుతున్నది. అందుకు నేను సమ్మతించాను! నేనేదో త్యాగం చేసాననుకోకండి, దీంట్లో నా స్వార్థం పూర్తిగా వుంది. నాకు జీవితంలో ఒక తోడు కావాలి గదా అని ఆపింది, తన పైటచెంగుతో కనుగొనలను తుడుచుకొంటూ.

ఆలోచించుకో అమ్మా? అని అన్నారు బాబాయిగారు. ఆయాగారు.

బాగా ఆలోచించుకొనే చెప్పాను దృఢంగా అంది వాసంతి.

దాని ఫలితంగా జమీందారుగారికి, తనకి వైభవంగా పెళ్లి జరిగిపోయింది.

లక్ష రూపాయలు విరాళంగా యిచ్చారు భుజంగరావుగారు శరణాలయానికి. తన పేరు పెట్టించుకొన్నారు... దానికి పత్రికలు ప్రజలు వేనోళ్ల పొగడారు భుజంగరావుని, అతని ధర్మగుణానికి.

కాని విధిని ఎవరూ తప్పించలేరు. పెళ్లయిన రెండేండ్లకే భుజంగరావు చనిపోయారు. ఆయన వ్రాసిన వీలునామాబట్టి ఆస్తిపాస్తులు అంతస్థు బాగా వచ్చాయి. ప్రతి నిమిషము ప్రతి క్షణం వేధిస్తూనే వుంది వాసంతికి ఆయనలేని లోటు. భర్త ఎక్కడో ఉన్నాడు అంటే ఎప్పుడయినా వస్తాడు అని వేచిచూస్తాది స్త్రీ హృదయం. మరి లేడు ఇక రాడంటే అది భరించలేని బాధ వాసంతికి. ఆయన ఉన్ననాళ్ళు ఆయన ఆస్థి ఆయన చేతులమీదుగా తనకోసం ఖర్చుపెట్టారు. కాని ఈనాడు తన ఆస్థిమీద సర్వహక్కులు వచ్చాయి కాని తృప్తిలేదు. భర్త వున్న ఆనందం లేదు. భర్తఉన్నపుడు దూరంగా పోయిన బంధువులు ఆస్థిని కబళించడానికి దగ్గరికి చేరుతున్నారు. అంతలో లాయరుగారి కారు హారన్ వినిపించగానే వాసంతి ఇవతలికొచ్చి ఇంటికి తాళము వేసింది. కారు వెనక సీట్లో కూచొని వాసంతి బుర్ర ఆలోచనలతో పరిపరి విధానాలతో అనాధాశ్రమానికి పోనిమ్మంది. తన ఆస్థిని యావత్తును ఈ శరణాలయానికి వ్రాసెయ్యమని ప్లీడరుగారితో చెప్పి బాబాయిని పిలిచింది. అతను తెల్లబోయాడు. బాబాయిగారు ఆలోచించుకోవమ్మ. జీవితంలో ఏం సుఖపడ్డావు అనగా, అలా అనకండి బాబాయి. నేను సదుద్దేశంతో చేస్తున్నాను. నా భర్త లేనప్పుడు ఈ ఆస్థి ఎందుకు. నేను తీర్థయాత్రలకు పోతాను. లేదా ఏ ఆశ్రమంలోనైనా చేరుతాను. పోయేముందు నావంటి అనాధలకు కొంతమార్గం చేకూర్చుతాను. ఇదే నా లక్ష్యం.

TRADE MARK
Panju TEX

మన్నికకు, ఆహ్లాదానికి....

పంజు టెక్స్ వారి

♦ మాస్టర్ ♦ ఫాంటెక్స్

ఫైన్ బనియన్లనే వాడండి.

ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—

దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.